డైనమిక్
# జనం వాయిస్
తెలుగు దినపత్రిక
DYNAMIC JANAMVOICE
RNI NO: TGTEL/26/A0383
WWW.JANAMVOICE.COM
ఉమ్మడి కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల.
శుక్రవారం 21 ఆగస్టు 2026


# కాసులు కురిపిస్తున్న బోడ కాకరకాయలు

**జనం వాయిస్, అదిలాబాద్, ఆగస్టు 20:**
ఆదిలాబాద్ జిల్లాలో బోడకాకర ఈ సీజన్‌లో మార్కెట్లో ఎక్కడ చూసినా కనిపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలోని భీంపూర్, జైనథ్, బేల, తలమడుగు, తాంసి, ఆదిలాబాద్ రూరల్ , మండలాల్లోని పలు అటవీ ప్రాంతాల్లో ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో, అటూ కవ్వాల్ అభయారణ్యం అటవీ ప్రాంతాల్లో బోడ కాకర కాయలు విరివిగా దొరుకుతాయి. పక్కనున్న మహారాష్ట్ర సరిహద్దులోని మాండ్వి, కిన్వట్, బోరి, పాండ్రకవడ, ఘాటంజి తదితర ప్రాంతాల్లోను ఎక్కువగా దొరుకుతాయి. ఇక్కడి ప్రాంతవాసులు సైతం



ఆదిలాబాద్‌కు తీసుకొచ్చి మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కేవలం అటవీ ప్రాంతంలోనే కాదు దట్టమైన పొదల్లో, చెట్లకు అల్లుకొని ఉన్న తీగల్లోను ఈ బోడ కాకరకాయ పెరుగుతుంది. జూలై నుంచి

2



2

## ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

జనసేన నియోజకవర్గ అత్యవసర సమావేశంలో నాయకుల పిలుపు

## కులవృత్తులే సమాజానికి పునాది



2

## వార్షిక తనిఖీల్లో భాగంగా కొయ్యూరు పోలీస్ స్టేషన్, మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీ

కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా

3



## మంథనిలో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
సింగరేణి నీటితో వ్యవసాయ భూములు ముంపునకు గురికాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలి.
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభించాలి.
విద్యార్థుల రెగ్యులర్ హాజరు, కనీస విద్యా ప్రమాణాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలి.
మంథని పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలి.
పాత సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం



2




దైనిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక RNI NO:TGTEL/26/A0383 WWW.JANAMVOICE.COM

శుక్రవారం 21 ఆగస్టు 2026

# ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**జనం వాయిస్, మంథని, ఆగస్టు 20:**

తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని మహాలక్ష్మి గార్డెన్‌లో మాయ రమేష్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యుడు, పెద్దపల్లిఆదిలాబాద్ కోఆర్డినేటర్ గొట్టిముక్కల నరేష్‌రెడ్డి, మంథని సంపత్, సైదల శ్రీనివాస్, వీర మహిళ నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొని నియోజకవర్గ నాయకులకు దిశానిర్దేశం చేశారు. మంచిర్యాలను వేదికగా చేసుకుని నిర్వహించనున్న ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశానికి మంథని నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం మంథని మండలంలో ఆత్మీయ సమావేశం విజయవంతం కోసం మండల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా తీగల సంతోష్, కాస రంజిత్, సిద్ది కిరణ్, సునీల్, రాజేంద్రప్రసాద్‌లను నియమించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాసులు కురిపిస్తున్న బోడ కాకరకాయలు

మొదటి పేజీ తరువాయి ...

ఆగస్టు, సెప్టెంబర్ నెల వరకు మాత్రమే ఇవి కాస్తాయి. బోడకాకర కాయలు సహజంగా లభిస్తాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బోడ కాకరలు ఎక్కువగా దొరుకుతున్నాయి. ఆదిలాబాద్ రైతు బజార్‌తోపాటు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లపై అమ్మకాలు చేస్తున్నారు. అమ్మకాలు చేసే వారు ఎక్కువగా అడవుల్లో బుర్క పిట్టలు, ఇతర అడవి ప్రాంతాల వనరులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ సీజన్‌లో మాత్రం బోడకాకరలను ఎక్కువగా వీరే తీసుకొస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో బోడకాకర కిలో రూ.200 ధర పలుకుతోంది. ఒక్క రోజు ఒక్కొక్కరు చొప్పున సుమారు వెయ్యి, నుంచి 2వేల వరకు అమ్మకాలు చేసి ఉపాధి పొందుతున్నారు. బోడకాకరను తెంపడం కొంచెం కష్టంగా ఉంటుంది. ఉదయం వేకువ జామున అడవుల్లోకి వెళ్ళి చెట్ల పొదల్లో విష కీటకాల నుంచి తమను తాము రక్షించుకుంటూ ఈ బోడ కాకరలను సేకరిస్తున్నామని రాథోడ్ వివరించారు. జిల్లాలో ఎక్కువగా అడవుల్లో తమ సామాజిక వర్గానికి చెందిన వారు బోడకాకర సేకరిస్తూ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో రూ.200కేజీ అమ్ముతున్నామన్నారు. వచ్చిన డబ్బులతో తమ కుటుంబం కోసం వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తున్నామని, ఈ సీజన్‌లో మాత్రమే సెప్టెంబర్ వరకు దొరుకుతాయని అన్నారు.ప్రస్తుతం శ్రావణమాసం సందర్భంగా ఎక్కువగా అందరు మాంసాహారాన్ని మానేసి బోడ కాకరను తింటున్నారు.



వానాకాలంలో చికెన్, మటన్ కంటే ఔషధ గుణాలున్న బోడ కాకరకాయ తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ అని డాక్టర్లు సైతం చెబుతుంటారు. చాలామంది శ్రావణమాసంలో మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఈ బోడ కాకరకాయను కొన్ని ప్రాంతాల్లో ఆగాకర, బొంత కాకర, అడవి కాకర, వంటి పేర్లతో కూడా పిలుస్తారు. మరాఠీ, హిందీ భాషల్లో ఇక్కడి ప్రాంత వాసులు కర్టులే, కంటోలా అని పిలుస్తారు. సాధారణ కాకరకాయతో పోలిస్తే చిన్నగా, పైభాగంలో ముళ్లలాంటి పొరతో కనిపించే ఈ కూరగాయకు ఈ సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. రుచి మాత్రమే కాకుండా ఇందులో పలు రకాల పోషకాలు ఉండటం దీని ప్రత్యేకత. బోడ కాకరకాయలో పీచు, విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు లభిస్తాయి. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కలిగిన ఫైటోన్యూట్రియెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో కణాలను దెబ్బతీసే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఈ బోడకాకరలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గడానికి పీచు సహాయపడుతుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువును నియంత్రించుకోవాలనుకునేవారు కూడా దీన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ఎక్కువ నూనెతో కాకుండా తక్కువ నూనెతో వండితే మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా ఉంటుంది. వర్షాకాలంలో లభించే ఈ కూరగాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండటం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకాలను అందించడంలో కూడా తోడ్పడుతుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు ఇందులో ఉండటం మరో ప్రయోజనం.బోడ కాకరకాయతో పులుసు, కూర, వేపుడు, పొడి, బిర్యానీ వంటి వంటకాలు చేసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల కోసం ఎక్కువ నూనె, ఉప్పు కలపకుండా వండటం మంచిది. మధుమేహం లేదా బీపీకి మందులు వాడుతున్న వారు ఆహారంలో మార్పులు చేసే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన ఆహారం, వ్యాయామం, నిద్రతో పాటు ఇలాంటి సీజనల్ కూరగాయలను మితంగా తీసుకోవడం ఆరోగ్యకరమైన జీవనశైలికి ఉపయోగపడుతుంది.

# కులవృత్తులే సమాజానికి పునాది

**జనం వాయిస్, కరీంనగర్:**

స్థానిక ఎస్.ఆర్. ప్రైమ్ స్కూల్, జ్యోతి నగర్ నందు గల 7, 8 తరగతుల విద్యార్థులు గురువారం నాడు క్షేత్ర పర్యటనలో భాగంగా ఆరేపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని కుమ్మరివాడని సందర్శించి మల్లేశం అనే ఒక కుమ్మరి వద్ద నుండి విద్యార్థులు స్వయంగా కుండలు తయారు చేయడంలో గల వివిధ ప్రక్రియల్ని దగ్గరుండి తెలుసుకున్నారు. గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని కూడా సందర్శించి రైతుల ద్వారా పాడి పంటలకు సంబంధించిన జ్ఞానాన్ని ఆర్జించారు. పుస్తకాల్లో చదివిన అంశాల్ని ఇలా పల్లె వాతావరణంలో ప్రత్యక్షంగా చూడటం మాకెంతో ఆహ్లాదాన్ని కలిగించిందని విద్యార్థులు సంబరపడ్డారు. ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్న ఆరేపల్లి 1.వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ గారు మాట్లాడుతూ " కులవృత్తులే సమాజానికి పునాది" అని విద్యార్థులు ఇలా గ్రామాన్ని సందర్శించడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. పాఠశాల డీజీఎం సచిన్ గారి ప్రోత్సాహంతో పాఠశాల ఎ.ఒ., కోఆర్డినేటర్, ఉపాధ్యాయుల సమక్షంలో జరిగిన ఈ విజయవంతమైన క్షేత్ర పర్యటన పట్ల ఎస్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి గారు, డైరెక్టర్ సంతోష్ రెడ్డి గారు, హర్షం వ్యక్తం చేశారు.



# మంథనిలో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు.

**జనం వాయిస్, మంథని ఆగస్టు 20:**

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంథని ప్రాంతంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం మండలం కన్నాల గ్రామంలోని వ్యవసాయ భూములను, అడవి సోమనపల్లిలో నిర్మాణం అవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను, సోమనపల్లి లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం మంథని మున్సిపల్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, సింగరేణి నీటి కారణంగా తమ వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించామని, ఇప్పటివరకు ఎలాంటి పెద్దస్థాయి ముంపు జరగలేదని తెలిపారు. భవిష్యత్తులో కూడా సింగరేణి నీటి వల్ల వ్యవసాయ భూములు ముంపునకు గురికాకుండా అవసరమైన ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల పురోగతికి సంబంధించి నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులకు అవసరమైన వాహనాలు, ఇతర సౌకర్యాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. పాత సీసీ రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర ఆలయం లడ్డు కౌంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో





**జనం వాయిస్, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలోని లడ్డు కౌంటర్‌ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఈవో ఎల్. రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లడ్డు, పులిహోర ప్రసాదాల నాణ్యతను పరిశీలించి, భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందేలా ఎల్లప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే కౌంటర్లలో పారిశుద్ధ్య పరిస్థితులు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా, లడ్డు, పులిహోర ప్రసాదాలను కొనుగోలు చేసిన భక్తులను, చిన్నపిల్లలను స్వయంగా పలకరించి ప్రసాదాల నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి సూచనలను సైతం స్వీకరించారు. డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన ఈవో, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్ సిబ్బంది భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటిస్తూ ఐడీ కార్డు ధరించాలని సూచించారు. ఈ తనిఖీలలో డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి పీఆర్ఓ పెరిక శ్రీనివాస్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, నులిగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అజయ్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**జనం వాయిస్, హుస్నాబాద్:**
రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీని మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు ఎన్నో అవకాశాలను కల్పించారు. కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆయన సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమైనవి. అదేవిధంగా గ్రామీణ భారత అభివృద్ధికి రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు మరిన్ని అధికారాలు, నిధులు అందించడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణలకు ఆయన ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రయత్నాలు స్థానిక సంస్థలకు ప్రజాస్వామ్య బలాన్ని చేకూర్చాయి.



# వార్షిక తనిఖీల్లో భాగంగా కొయ్యూరు పోలీస్ స్టేషన్, మహాదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం తనిఖీ





**జనం వాయిస్, కాళేశ్వరం:**
వార్షిక తనిఖీల్లో భాగంగా కాళేశ్వరం జోన్ డీఐజీ శ్రీ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ గారు నేడు భూపాలపల్లి జిల్లాలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ మరియు మహాదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్,ఐపీఎస్ గారు డీఐజీ గారికి ఘన స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత,రికార్డుల నిర్వహణ,మాల్ఖానా, ఆయుధాగారం,వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ,యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను డీఐజీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ,పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు.
సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా డీఐజీ గారు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా జజుచీా 2.0,, వ-ాఖునెంప్ట్రమ్ఖు,డిజిటల్ ఫోరెన్సిక్స్,సైబర్ దర్యాప్తు,సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి,సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు,వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా సేవలందించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొయ్యూరు పోలీస్ స్టేషన్,మహాదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో డీఐజీ గారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ శ్రీ సూర్యనారాయణ, కాటారం సీఐ శ్రీ నాగార్జునరావు, మహాదేవపూర్ సీఐ శ్రీ వెంకటేశ్వర్లు,పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీలు.

### జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్

**జనం వాయిస్, పెద్దపల్లి, ఆగస్టు-20:**
పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2026-27లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొనుటకు జిల్లా స్థాయి క్రీడా ఎంపికలు సెప్టెంబర్ 3న నిర్వహిస్తామని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, లాన్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెస్లింగ్, బెస్ట్ ఫిజిక్, యోగా, ఖో-ఖో పురుషులు ,మహిళలు విభాగాల వారీగా క్రీడాంశాలలో పాల్గొనవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ ఆధార్ కార్డు, ఉద్యోగ గుర్తింపు కార్డు జిరాక్స్ లతో ఆగస్టు 31వ తేదీలోగా జిల్లా యువజన & క్రీడల కార్యాలయ కాంప్లెక్స్, 1వ అంతస్తు, గది నెంబర్ 232, నందు సమర్పించాలని, జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు హైదరాబాద్ లోని వేరు వేరు క్రీడా మైదానాలలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించబడతాయని, ఎంపిక పోటీలలో పాల్గొనే ఉద్యోగులకు ఎలాంటి ప్రయాణ



భత్యం చెల్లించబడదని, మరిన్ని వివరాలకు 9963960063 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.